తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం

30 ఆగష్టు 2026

పేజీలు : 8

Follow :

భూముల విషయంలో ఇబ్బందులు లేకుండా

## చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్యాపేట (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలలో భూ సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ప్రజలకు ఒక మంచి చట్టాన్ని తీసుకువచ్చి భూముల విషయంలో వారికి ఎక్కడా ఇబ్బందులు కడగకుండా చూడాలన్నదే తమ ధ్యేయమని చెప్పారు.శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవిన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 125 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో భూమి సర్వే నిర్వహించడం జరిగిందని, తదుపరి ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడు సర్వే చేయలేదని అన్నారు.సర్వే చేయని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రి వర్గ సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యుల ఆలోచనల మేరకు మొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా 70 గ్రామాలలో సర్వే చేసేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నిర్వహిస్తున్న

**వార్తా లోపలి పేజీలో**






క్షయ బాధితులకు పౌష్టికాహారం అందించడం

## అభినందనీయం

సీఎస్ఆర్‌తో ఆరోగ్య రంగానికి సంస్థలు మరింత చేయూతనివ్వాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్..

**వార్తా లోపలి పేజీలో**

## క్రైమ్ పారామిటర్ల అమలులో నల్లగొండ పోలీసులకు అగ్రస్థానం

**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 29,(జనంసాక్షి):** క్రైమ్ పారామిటర్ల అమలు, పోలీస్ శాఖ పనితీరులో నల్లగొండ జిల్లా పోలీసులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరుపై నిర్వహించిన సమీక్షలో 8 కీలక అంశాల్లో సమగ్ర పనితీరు ఆధారంగా క్లస్టర్-3లో నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్‌కు డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్ ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధించడంపై డీజీపీ ప్రశంసలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు లభించిన ఈ గుర్తింపుపై ఎస్పీ శరత్ చంద్ర పవార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ బృందాలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## వరకట్న వేధింపులతో వివాహిత మృతి

**వలిగొండ, ఆగస్టు 29 (జనంసాక్షి)** వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భువనగిరి మండలంలో చోటుచేసుకుంది. తాజ్‌పూర్ గ్రామానికి చెందిన అశ్వినికి వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కొలిచేలిమి మహేష్‌తో 2023లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.భర్త మహేష్ తరచూ అదనపు వరకట్నం కోసం అశ్వినిని వేధించేవాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో అశ్విని ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు భర్త మహేష్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది.



గోబర్ గ్యాస్ గుంతలో పడి

## రెండేళ్ల బాలుడు మృతి

**చిట్యాల, ఆగస్టు 29 (జనంసాక్షి):** పండుగకు బంధువుల ఇంటికి వచ్చిన రెండేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు గోబర్ గ్యాస్ కోసం ఏర్పాటు చేసిన గుంతలో పడి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని డీఈసీ కంపెనీలో చోటుచేసుకుంది. బీహార్‌కు చెందిన అజయ్ పండిట్ కుమారుడు ఆర్యన్ కుమార్ (2) తన తల్లిదండ్రులతో కలిసి రెండు రోజుల క్రితం ఏపూర్‌లోని డీఈసీ కంపెనీలో పనిచేస్తున్న మామయ్య ఇంటికి రాఖీ పండుగ సందర్భంగా వచ్చాడు. శుక్రవారం ఉదయం సుమారు 9 గంటలకు క్వార్టర్స్ పక్కన ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం అయినా బాలుడు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.కంపెనీలోని సీసీ కెమెరాలను పరిశీలించగా బాలుడు కంపెనీ ఆవరణలో గోబర్ గ్యాస్ కోసం ఏర్పాటు చేసిన గుంతలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గుర్తించారు. గుంతలో ఊపిరాడక బాలుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి తండ్రి అజయ్ పండిట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. వెంకట్ రెడ్డి తెలిపారు.



## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి

**ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఐఎఎస్**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 29 (జనంసాక్షి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో క్రీడా పోటీలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా క్రీడల అధికారి బి. గోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఉదయం సెషన్ లో భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ చందన సర్పే ప్రారంభించగా సిద్ధంగా ఉండాలి మధ్యాహ్నం శశిని ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ. మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.

**మిగతా 2లో**



## తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

### వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్

**సూర్యాపేట(జనంసాక్షి):**
తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న హైదరాబాద్ లోని బిసిసిఈ భవన్ లో నిర్వహించనున్న సంఘ మూడవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు వృత్తిపరమైన హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్రంలోని మాదిగ జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వల్దాస్ ప్రవీణ్,రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి మామిడి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు పల్లెటి నాగార్జున, కోశాధికారి కనుకు రవి, జిల్లా నాయకులు మామిడి శంకర్, దుర్గం బాలు, జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై

## బీఆర్ఎస్ సమరభేరి

### కార్యాచరణపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమావేశం

**హాలియా, ఆగస్టు 29 జనంసాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలపై నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.హాలియా పట్టణంలోని నోముల భగత్‌కుమార్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలు, ఇతర హామీల అమలు తీరును ప్రజలకు వివరించాలని, నెరవేరని హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు వాస్తవాలను తెలియజేసేలా కరపత్రాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భగత్‌కుమార్ సూచించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించాలని తెలిపారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి 'కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా?బీఆర్ఎస్ సమరభేరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యడవల్లి విజేందర్‌రెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### గుర్తు తెలియని వ్యక్తి

## అనుమానస్పద మృతి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామ శివారులో ఓ క్రషర్ మిల్లు పొదల పక్కన సుమారు 45 నుండి 50 సంవత్సరాలు మధ్య ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతదేహం కాళ్లకు నలుపు రంగు చెప్పులు ధరించి ఉన్నాడని మృతదేహంపై డబ్బాల గీతల చొక్కా ఎరుపు రంగు తువాల మృతదేహం పక్కన కవర్ లో దుప్పటి ఉందని ఇట్టి మృతుడు అందాజా ఐదు నుండి ఆరు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. చింత చెట్టు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు. ఇట్టి మనిషి ఆచూకీ తెలిసినవారు కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ నంబర్లపై 8712670226, 8712670157 సమాచారం తెలపాలన్నారు.

**నాణ్యతండ గ్రామంలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతున్న కార్యదర్శి నారాయణమూర్తి**



**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
2026 -27 సంవత్సరానికి గాను చేపట్టబోయే వి బీ జీ రామ్ జీ పనుల గుర్తింపుకై శనివారం వేల్పుచర్ల, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, కోమటిపల్లి, నాణ్య తండా గ్రామాలలో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభలలో పనులను గుర్తించారు. ఈ సభలలో సర్పంచులు నున్న యాదగిరి, బింగి కృష్ణమూర్తి, వెంకటమ్మ, కాంతమ్మ, శ్రీనివాసు, టిఏలు నాగమణి, దీపిక, యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అశోక్, జ్యోతి, నారాయణమూర్తి శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### హైదరాబాదులో జరిగే మహాధర్నాకు

## ఉపాధ్యాయులు తరలిరావాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 1 జరిగే మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని పీఆర్ టీ యూ టీ ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉల్లెందుల సైదులు, రెడ్డబోయిన సైదులు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి

### ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఐఎఎస్



నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఉత్సాహం, ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.డిప్యూటీ డైరెక్టర్ చందన సర్వే మాట్లాడుతూ.. రేపు ఫైనల్ ఆటల పోటీలు ఉంటాయని ప్రతి ఉద్యోగి ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో దమ్మపేట, పాల్వంచ ఏటిడిఓ లు ఎస్. చంద్రమోహన్, భారతి దేవి, రాధమ్మ, ఏ సి యం ఓ రాములు పాల్గొన్నారు. ఐటీడీఏ పరిధిలో పనిచేయుచున్న దాదాపు 290 మంది ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు.ఉపాధ్యాయులకు వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్‌తో పాటు వివిధ క్రీడా పోటీలను నిర్వహించగా, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న ఏఎస్ఓలు, పి ఈ టి పి డి లు కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ హెచ్ఎం ఎన్. చందు తదితరులు పాల్గొన్నారు.

### హార్టికల్చర్ విద్యార్థులకు

## ధ్యానం యోగా పై అవగాహన

**గరిడేపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):**



గడ్డిపల్లి లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోని డా. గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కనహా శాంతివనం, హైదరాబాద్ ఆధ్వర్యంలో ధ్యానం, యోగా మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కనహా శాంతివనం నుండి నిర్మల, ఆనంద్ సూర్యాపేట లోకల్ సెంటర్ నుండి గోవర్ధన్ గిరి, రమేష్ లు హాజరై విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యత ఒత్తిడి నియంత్రణ ఏకాగ్రత పెంపుదలపై అవగాహన కల్పించారు. యోగా సాధన ద్వారా శారీరక మానసిక సమతుల్యత సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ధ్యాన పద్ధతులను ప్రాక్టికల్ గా చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిపల్లి సర్పంచ్ నాగలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడికిగురవుతున్నారని ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్వపల్లి లో ఎమ్మెల్యే సామేలు చిత్రపటం వద్ద మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
నూతనకల్ మద్దిరాల మండలాల పరిధిలోని రైతుల సీలింగ్ భూముల 70 ఏళ్ల కళను ఎమ్మెల్యే మందుల సామేలు నెరవేర్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి అన్నారు. ఏడు దశాబ్దాల రైతుల కళ నెరవేరుతుండడంతో శనివారం అర్వపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సామేలు చిత్రపటం వద్ద సంబరాలు నిర్వహించారు. రైతు సమస్యలను నేరుగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 2000 ఎకరాల సీలింగ్ భూములకు మంత్రులచే ఎమ్మెల్యే పట్టాలి ఇప్పించడం చరిత్రలో మర్చిపోలేని విషయం అన్నారు. ఇప్పటికే గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం లో ఐదువేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అనంతరం నూతనకల్ మండలంలో మంత్రుల సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి వేల్పుల రమేష్, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, సర్పంచులు విద్యాసాగర్, కృష్ణ నాయక్, నాయకులు జలంధర్, వెంకటేశ్వర్లు, జాల నరసయ్య, ఎడ్ల సైదులు, నిమ్మల కుమార్, రాము, రాహుల్, దులియా, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ బాధితులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయం

## సీఎస్ఆర్‌తో ఆరోగ్య రంగానికి సంస్థలు మరింత చేయూతనివ్వాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్..

**నల్లగొండ ప్రతినిధి,ఆగస్టు 29,(జనంసాక్షి):** క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు సహకరించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధి నుంచి బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సుమారు 750 మంది క్షయ బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం సుమారు 1,400 మంది క్షయ వ్యాధి బాధితులు ఉన్నారని తెలిపారు. వారిలో 750 మందికి న్యూట్రిషన్ కిట్లు అందించడం మంచి కార్యక్రమమని కొనియాడారు. క్షయ వ్యాధి చికిత్సలో మందులతో పాటు పౌష్టికాహారం కూడా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రూ. 17 లక్షలతో పీహెచ్‌సీలకు ఫర్నిచర్,కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా జిల్లాలోని అడవిదేవులపల్లి, గుడిపల్లి, తిరుమలగిరి (సాగర్), పెద్దవూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సుమారు రూ. 17 లక్షల వ్యయంతో ఫర్నిచర్ అందించడం శుభపరిణామమని కలెక్టర్ అన్నారు. సీఎస్ఆర్ నిధులతో జిల్లాలో మరిన్ని ఆరోగ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సంస్థలకు సూచించారు. ముఖ్యంగా దేవరకొండ, నాగార్జునసాగర్ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య రంగానికి మరింత సహాయం అందించేందుకు కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. క్షయ బాధితుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం మాత్రమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు కూడా భాగస్వాములు కావడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్, రిచ్ కంపెనీ చైర్మన్ రాధాకృష్ణ, సీఈవో లక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నగేష్, సూపర్వైజర్ అనిల్, సైదులు, వైద్య సిబ్బంది, క్షయ బాధితులు, వారి అటెండర్లు పాల్గొన్నారు.



# భూముల విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

సర్వే ఎలా జరుగుతుందో విశ్లేషించడంలో భాగంగా వివిధ జిల్లాలలో ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సందర్భంగా అలసత్వం వహించిన అధికారులపై అవసరమైతే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మొదటి విడుతన రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రెండో విడత రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చామని, అయితే మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ కి సంబంధించి సమస్యలు భవిష్యత్తులో ఉత్పన్నం కాకుండా ఉండేలా వాటిని సరి చేసేలా ప్రత్యేకించి ఎల్-3 సమస్యలు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాదించామని తెలిపారు. తమ ప్రభుత్వం పేదవాడికి పక్షపాతంగా పని చేస్తుందని, పేదవాడి అభివృద్ధి కోసం పని చేస్తుందని, పేదవాడికి అండదండగా ఉంటుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాలలో 70 సంవత్సరాలుగా ఉన్న సీలింగ్ భూమికి సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరిస్తూ శనివారం పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. స్థానికంగా జన్నారెడ్డి వంశపార్యం 2300 ఎకరాల పైచిలుకు భూములకు పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు మంత్రి వెంట ఉన్నారు.

# గరిడేపల్లి బస్టాండులో సౌకర్యాలు కల్పించాలి

## బీజేపీ నేతల డిమాండ్

**గరిడేపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):** గరిడేపల్లి బస్టాండులో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేవని బీజేపీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం బస్టాండు ను సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ బస్టాండులో కూర్చోవడానికి కుర్చీలు లేవని, మహిళలకు మరుగుదొడ్లు సరిగ్గా లేవని, తాగునీటి సౌకర్యం లేదన్నారు. పైకప్పు పెచ్చులు ఊడిపడుతూ భవనం ప్రమాదకరంగా మారిందని చుట్టుపక్కల మద్యం సీసాలు పడేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాల వెంకటేశ్వర్లు, అనంతు గురువయ్య గౌడ్, సుందరి రమేష్, కాంపాటి రాజు, కుందూరు కోటిరెడ్డి పాల్గొన్నారు.









# ఎస్ఐఆర్ సవరణపై గ్రామసభ

- డ్రగ్స్ నిర్మూలనపై యువతకు అవగాహన
- దత్తాయిపల్లి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్

**తుర్కపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):** తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై గ్రామ ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ సూచించారు. ఓటు విలువను వివరిస్తూ, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన సమస్యలు ఉన్న వారికి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ద్వారా నోటీసులు అందించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్, వార్డు సభ్యులు నల్ల రాజు, గుంటి రాజు, దానబోయిన నవీన్, కొడారి పావని, దానబోయిన రాణి, బూత్ స్థాయి అధికారులు వనమాల రాణి, ఎద్దు నీరజ, గ్రామస్థాయి ఉద్యోగులు ఉమా, సరిత, స్వాతి, భాగ్యలక్ష్మి, దేవరుప్పాల మల్లేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, గొప్ప కొండల్ రెడ్డి, వీసం రాజయ్య, గొప్ప రాంరెడ్డి, దానబోయిన మల్లేష్, దానబోయిన రమేష్, గుండా ప్రభాకర్, జేరిపోతుల వెంకటేష్, దానబోయిన వెంకటేష్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక అవగాహన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ పేర్కొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో ఆమె అధ్యక్షతన బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి బీజేపీ లడాయి నిరసన దీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రంగరాజు రుక్మారావు, బొబ్బ భాగ్యరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఫీజు బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేక, అద్దెలు చెల్లించలేక, అనేక డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదతర కళాశాలలు మూతపడే పరిస్థితులు వచ్చాయని అన్నారు. విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లించడంలో జాప్యం మూలంగా విద్యార్థులు, కళాశాలల మధ్య ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల, యువత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీయూ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పాదూరి కరుణ, తుక్కాని మన్మధ రెడ్డి, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు పృధ్వి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ భరత్ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంచర్ల నరసింహ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగేంద్రచారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బొజ్జ పరశురాం, ఎస్టి మోర్చా అధ్యక్షుడు సక్రు నాయక్, జిల్లా నాయకులు చల్లమల్ల నరసింహ, పాండురంగాచారి, కందుల రమేష్, మంజుల, కోడి లింగయ్య,దాసరి వెంకన్న, బాలాజీ నాయక్, యాదగిరి, కిరణ్, మంజుల,రవి నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో సాగుతోంది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా?



**○పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ కేసులు.**

**○30 ఏళ్లుగా జీవనాధారమైన ఒంటరి మహిళ డబ్బా తొలగింపుపై తీవ్ర నిరసన**

**○పోలీసుల పక్షపాత వైఖరి, దాష్టీకాలకు వ్యతిరేకంగా**

**ఈనెల 31న కోదాడ పట్టణ బంద్**

**○మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ,( జనంసాక్షి):**
కోదాడ నియోజకవర్గంలో చట్టబద్ధమైన పాలన లేకుండా పోయిందని, అమాయకులపై దౌర్జన్యాలు చేస్తూ ఆటవిక రాజ్యం, పోలీసు రాజ్యం నడుపుతున్నారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ కలిసి బాధితురాలు గంధం కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసు అధికారుల తీరును, అధికార పక్ష కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఎండగట్టారు. వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ మెసేజ్‌లు పెట్టారనే చిన్న కారణంతో హైదరాబాద్‌లో ఉన్న ఉపేందర్ అనే వ్యక్తిని ఏదో దేశద్రోహి తరహాలో కోదాడ పోలీసులు బలగాలతో వెళ్లి పట్టుకొచ్చి, అర్ధరాత్రి వరకు విచారణ పేరిట మానసిక క్షోభకు గురిచేశారని ఆరోపించారు. న్యాయవాదులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ కల్పించుకునేంత వరకు అక్రమంగా నిర్బంధించారని మండిపడ్డారు. ఉపేందర్‌కు సోదరి అయినందుకే కక్షగట్టి, కోదాడ బొడ్రాయి సెంటర్‌లో గత 30 ఏళ్లుగా పాన్ డబ్బా నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కనకమ్మ అనే ఒంటరి మహిళ డబ్బాను తెల్లవారుజామున అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాఖీ పండుగ వేళ న్యాయం కోసం నిరసన తెలిపిన మహిళలు, కుటుంబ సభ్యులపై సీఐ శివశంకర్ నేతృత్వంలో పోలీసులు గూండాల మాదిరిగా వ్యవహరించి దాష్టీకం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాతే పట్టణంలో గంజాయి దందాలు, అక్రమాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. పట్టుబడ్డ క్వింటాన్నర గంజాయిని మాయం చేసి అమ్ముకున్నా, బర్రెల దొంగల నుంచి లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నా పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతంలో తన ప్రెస్ మీట్‌పై ఒక సీఐ హోదాలో ఉండి అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినప్పుడు, ఆధారాలతో డీజీపీ, ఎస్పీ, డీఐజీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా ఏడాదిన్నరగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ జామ్ జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోతే స్పందించని పోలీసులు, సామాన్యుల పొట్ట కొట్టడానికి మాత్రం ఉత్సాహం చూపుతున్నారని విమర్శించారు. గతంలో రాజకీయ ఇబ్బందులు పెట్టేందుకు దళిత బిడ్డ కర్ల రాజేష్ ను ఎలా పొట్టనబెట్టుకున్నారో గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే రీతిలో ఉపేందర్ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని హెచ్చరించారు. సామాన్య ప్రజల పొట్టకొట్టే దౌర్జన్యాలు ఆపాలని, బాధిత మహిళ కుటుంబానికి తక్షణమే పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల ఏకపక్ష వైఖరికి, అక్రమ కేసులకు నిరసనగా సెప్టెంబర్ 2వ తేదీన సహచర, ప్రజాస్వామిక పక్షాలను కలుపుకుని కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. చట్టం ప్రకారం న్యాయపోరాటం చేయడంతో పాటు ప్రజాక్షేత్రంలోనూ బాధితుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.



## మాడుగులపల్లి ఎస్ఐ పంగ సురేష్ యాదవ్ ఘన విజయం

### మిర్యాలగూడ డివిజన్ పోలీస్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపు

**మాడుగులపల్లి, అగస్టు 29 ( జనంసాక్షి):**
మిర్యాలగూడ డివిజన్ పోలీస్ ఎన్నికల్లో మాడుగులపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ఐ) పంగ సురేష్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు శనివారం వెలువడిన ఫలితాల్లో ఆయన అత్యధిక మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు.డివిజన్ వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను పోటీలో నిలిచానని, తనపై నమ్మకంతో గెలిపించిన సహోద్యోగులకు, పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా సురేష్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ స్థాయి అధికారులు, మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రముఖులు ఎస్ఐ సురేష్ యాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

### 2 కె రన్ ను ను ప్రారంభించిన మేళ్లచెరువు ఎస్ఐ నవీన్ కుమార్

**మేళ్లచెరువు జనంసాక్షి**



మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి రేవూరు రోడ్ అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి... తర్వాత మేజర్ ధ్యన్‌చంద్.శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ మేళ్లచెరువులో ఐరా రియాల్టీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మన దేశం తరఫున హాకీలో అత్యధికంగా గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత మేజర్ ధ్యాన్చంద్ దేనిని ప్రతి ఒక్క యువత అతనిని ఆదర్శంగా తీసుకుని క్రీడలలో రాణించాలని, క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని మట్లాడడం జరిగింది. అనంతరం టుకే రన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐరా రియాల్టీ, నిర్వాహకులు దామెర్ల అంజి, వి.నరేందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు శివాలయ ఇ వో నాగేల్ల.శంభీ,రెడ్డి,జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోర్తల.నాగిరెడ్డి, వార్డు మెంబర్ కిన్నెర సైదులు, మాజీ వార్డ్ మెంబర్ సాతులూరు సురేష్ వివిధ పాఠశాలలకు చెందిన పిఈటిలు,గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పోరాట ఫలితమే నేడు రైతులకు భూమి పట్టాలు

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, నాగార్జున రెడ్డి



**తుంగతుర్తి ఆగస్టు 29 (జనం సాక్షి)**
సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట ఫలితమే ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిందని ఈ చట్టం ద్వారానే నూతనకల్లులో రైతులకు భూమి పట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఉన్న సిపిఎం పార్టీ అగ్ర నాయకులు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లు వెంకట నరసింహారెడ్డి, తొట్ల మన్సూర్ లాంటి మహనీయులు ఆనాడు ఎర్రబాడు దొరల వద్ద ఉన్న భూములను పేదలకు పంచాలని ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు, ఆ పోరాటాలకు ప్రజల మద్దతు కూడగొట్టుకొని అనేకసార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాలు తాసిల్దార్ ఆఫీసుల ముందు ఆందోళనలు చేయడం జరిగిందన్నారు, ఎర్రబాడు మిరియాల, పోలుమల్ల ఈ ప్రాంతంలో ఉన్న దేవాలయ భూములు, దొరల భూములు పేదలకు పంచాలని అనేకసార్లు ఆ భూములపై నాగండ్ల దున్నిభూ పోరాటాలు కొనసాగించామని ఈ పోరాటాలలో అనేకమంది సిపిఎం నాయకులు జైలుకు వెళ్లడంతోపాటు అనేక సంవత్సరాలు కోర్టుకు చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు, అనేక ప్రభుత్వాలు వచ్చినా రైతులకు పట్టాలు వంచలేదని ఈ ప్రభుత్వం అయినా స్పందించి రైతులకు పట్టాలు ఇవ్వడం సంతోషకరమని ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు, తుంగతుర్తి ప్రాంతం కమ్యూనిస్టులకు కంచుకోటగా నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో ఇంతకుముందే లక్షల ఎకరాల భూములు పంచిందని ఇంకా అధికారాన్ని అడ్డం పెట్టుకొని దొరల వద్ద ఉన్న భూములను పేదలకు పంచడం కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత ఈ సిపిఎం పార్టీకే ఉన్నదని ఆయన అన్నారు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మా పోరాటాల ద్వారా ఎప్పటికైనా అమలు చేయక తప్పదని వారు హెచ్చరించారు, నాటి పోరాటం నుండి నేటి వరకు పేద ప్రజల హక్కుల కోసం సమస్యలపై నిరంతరం పోరాడుతామని అన్నారు, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి గిట్టుబాటు ధర అందించాలని, స్వామినాథన్ కమిషన్ ప్రకారం పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, నేడు విపరీతంగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, విత్తన చట్టాన్ని తీసేసి విద్యుత్ సంస్కరణల పేరుతో రైతులను మోసం చేయాలని దృక్పథాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు, కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శిలు వజ్జే శ్రీనివాసు, పోలోజు సైదులు, దేవరకొండ యాదగిరి , పార్టీ నాయకులు తాటి విజయమ్మ, పళ్ళ సుదర్శన్, బూర్గుల ప్రభాకర్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కూసు సైదులు, గుడిపూడి వెంకటేశ్వర్లు, శివ, వెంకన్న, భాస్కర్, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు

# వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

## నవజాతశిశువు మృతి పై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు

**కనగల్లు, ఆగస్టు 29 (జనంసాక్షి)**
వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే నవజాత శిశువు మరణించినట్లు ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేసి బాధితురాలికి తగు న్యాయం జరిగేలా చూడాలని యువ న్యాయవాది మల్లె పెల్లి నవీన్ కుమార్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శనివారం మండల కేంద్రంలో నవీన్ కుమార్ విలేకరులకు సంఘటన వివరాలను వెల్లడిస్తూ నల్లగొండ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నల్లగొండ పట్టణ కేంద్రానికి చెందిన ఖమ్మం పార్టీ కవిత ప్రసవం కోసం బుధవారంఆస్పత్రిలో చేరింది. ఆస్పత్రి సిబ్బంది పర్యవేక్షణలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. గురువారం రోజున ప్రసవం జరిగిన కొద్దిసేపటి కె శిశువు మృతి చెందాడని వార్తను వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం విన్న తల్లి ఒక్కసారిగా విషాదానికి లోని గుండెలు భాదుకుంటూ రోధించిందని తెలిపారు. ఈ సంఘటనలు ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఆమెకి ఇచ్చిన మందులు, ఇంజక్షన్లు అందించిన వైద్యం తీరుపై పలు అనుమానాలు ఉన్నాయని శిశువు మరణం పై వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవ లలో డాక్టర్ల నిర్లక్ష్యం, సిబ్బంది ప్రవర్తన తీరుపై సిట్టింగ్ జడ్జి చె సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు నవీన్ కుమార్ తెలిపారు.



# వరుస చోరీలతో శివన్నగూడెం గజగజ!

**○తాళం వేసిన ఇళ్లే టార్గెట్.. పనిచేయని సీసీ కెమెరాలు**

**○వారం రోజుల్లో రెండు చోరీలు.. పోలీసులకు సవాల్‌గా మారిన దొంగతనాలు**

**○నిఘా వైఫల్యంపై గ్రామస్తుల ఆందోళన**




**మర్రిగూడ, ఆగస్టు 29 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో వరుస చోరీలు కలకలం రేపుతున్నాయి. తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దుండగులు చోరీలకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే రెండు ఇళ్లలో చోరీలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన చిలుకూరి యాదయ్య, ఆయన భార్య వెంకటమ్మ ఈ నెల 25న తమ కుమార్తెను కలిసేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం ఉదయం యాదయ్య ఇంటి పక్కనే నివసించే మంచికంటి రేణుక ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి ఆయనకు సమాచారం అందించారు. దీంతో యాదయ్య వెంటనే ఇంటికి చేరుకుని చూడగా తాళం పగలగొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించారు.
బీరువాలో ఉంచిన 3 తులాల బంగారు చైన్, 12 తులాల వెండి పట్టాలు, రూ.11 వేల నగదు అపహరణకు గురైనట్లు యాదయ్య తెలిపారు.

**మరో ఇంట్లోనూ చోరీ**

ఇదే గ్రామానికి చెందిన గంజి శ్రీనివాస్ తన భార్యతో కలిసి రెండు నెలల క్రితం సింగపూర్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దుండగులు తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసి వెళ్లారు. విషయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు.

**సీసీ కెమెరాలు పనిచేయవా?**

గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో దొంగలకు అనుకూలంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని పెంచడంతో పాటు, పనిచేయని సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరుసగా జరుగుతున్న చోరీలతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని వారు కోరుతున్నారు. వరుస చోరీలకు అడ్డుకట్ట వేయడం పోలీసులకు సవాల్‌గా మారింది.

## నూతనకల్ సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

### సీలింగ్ భూముల రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి బయలుదేరిన నాయకులు



**మోత్కూర్ ఆగస్టు 29 (జనంసాక్షి)**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతనకల్ మండల కేంద్రంలోని స్టేడియం సభా ప్రాంగణానికి భారీగా తరలివెళ్లారు. నూతనకల్‌లో నిర్వహించే సభలో సీలింగ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు?భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తదితరులు పాల్గొనే ఈ కార్యక్రమానికి మోత్కూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అనాజిపురం సర్పంచ్ బీసు వెంకన్న గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఆకుల వెంకటేష్, పాటిమట్ల, రాగిబావి, సదాశివపూర్, దాచారం గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, గంట వెంకటరెడ్డి, పాచిల్ల భాస్కర్, సూరారం నవీన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీలింగ్ భూములపై రైతులకు హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రైతులకు భూమిపై చట్టబద్ధమైన హక్కు కల్పించడం ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చింతల విజయభాస్కర్‌రెడ్డి, బండ వెంకటరెడ్డి, బర్రె వెంకన్న, దొండ శ్రీశైలం, మొగుళ్ల వెంకటరెడ్డి, దేవర శ్రీశైలం, రాంనర్సయ్య, ఎస్‌కే సజీద్, పసునూరి సత్తిరెడ్డి, ఓర్సు శ్రీను, కప్పల లింగయ్య, జినుకాల మల్లయ్య, ఏలుగు సతీష్, జిట్టా లక్ష్మయ్య, కప్పల మల్లేష్, సంతోష్, కురిమెటి యాదయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సవాళ్లకు కృత్రిమ మేధస్సుతో పరిష్కారం

### వ్యర్థాల నిర్వహణలో కృత్రిమ మేధస్సు కీలకం

### ఏఐడబ్ల్యూఎంఆర్, ఆశ్రిత బయో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుశాంత్ గాదే



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి ):** పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడంతో పాటు సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణకు కృత్రిమ మేధస్సు సాంకేతికత కీలకమని ఏఐడబ్ల్యూఎంఆర్, ఆశ్రిత బయో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ సుశాంత్ గాదే అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం అనువర్తిత శాస్త్రాలు, మానవీయ శాస్త్రాల పాఠశాల కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో "పర్యావరణ పర్యవేక్షణ, వ్యర్థాల నిర్వహణకు కృత్రిమ మేధస్సు" అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సుశాంత్ గాదే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణలో కృత్రిమ మేధస్సు ద్వారా స్మార్ట్ పర్యవేక్షణ, ఆధునిక పరిష్కారాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. విద్యార్థులు తరగతి గది విద్యతో పాటు పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తరగతి గది నుంచి కెరీర్ వరకు అనే అంశంపై మరో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ అప్లికేషన్ డెవలపర్ వెంకట ఇన్నమూరి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే స్పష్టమైన కెరీర్ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఐటీ రంగంలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేందుకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





గరిడేపల్లిలో నందమూరి హరికృష్ణ వర్ధంతి

**గరిడేపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):**
నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా గరిడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు కీసరి నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికృష్ణ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు పాతకోటి లింగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీఎంయూఎస్ నకిరేకల్ అధ్యక్షుడిగా ప్రశాంత్ గౌడ్



**చిట్యాల, ఆగస్టు 29 (జనం సాక్షి):**
నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం టీఎంయూఎస్ నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షుడిగా చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రశాంత్ గౌడ్ చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమకారుల సంక్షేమం కోసం పనిచేయాలని సంజయ్ దాస్ గౌడ్ ఆకాంక్షించారు.

## ఏరియా ఆసుపత్రిలోనే ఆర్థో సదరం క్యాంప్

### సెప్టెంబర్ 1 నుంచి సదరం సేవలు ప్రారంభం



**కొండమల్లేపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):**
దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇకపై ఆర్థోపెడిక్ సదరం క్యాంప్‌ను నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ క్యాంప్ అందుబాటులోకి రానుంది. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ పిడి శేఖర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రవి ప్రకాష్ కోరారు. సదరం క్యాంప్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు డీఆర్‌డీఓ పిడి శేఖర్ రెడ్డి శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. క్యాంప్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు.

**వారానికి రెండు రోజులు క్యాంప్**

సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రతి వారం మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఆర్థోపెడిక్ సదరం క్యాంప్ నిర్వహించనున్నారు. దీని ద్వారా దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ ప్రక్రియ మరింత సులభంగా, స్థానికంగానే అందుబాటులోకి రానుంది.

**డయాలసిస్ కేంద్రంలో అదనంగా 5 పడకలు**

ఇదే సందర్భంగా దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సేవలను మరింత విస్తరించేందుకు అదనంగా 5 పడకలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో డయాలసిస్ అవసరమున్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

**ఆర్‌టీఐ ఆధ్వర్యంలో అంబులెన్స్ విరాళం**

అలాగే ఆర్‌టీఐ సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రికి అంబులెన్స్‌ను విరాళంగా అందజేయనున్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్‌ను అందజేస్తున్న ఆర్‌టీఐ సంస్థకు ఆసుపత్రి వర్గాలు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**సెప్టెంబర్ 1న ప్రారంభోత్సవం**

సదరం క్యాంప్, అదనపు డయాలసిస్ పడకలు, అంబులెన్స్ సేవలను సెప్టెంబర్ 1వ తేదీన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, ఆర్‌టీఐ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్దల చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దేవరకొండ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావడంతో పాటు, సదరం ధ్రువీకరణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగనున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నింగిని తాకిన నిత్యావసర వస్తువుల ధరలు

- **పేదలను పట్టించుకోని పాలకులు**
- **మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లతాదేవి**

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 29 (జనంసాక్షి)**
దేశంలో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని, నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయని తెలంగాణ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. ఆదాయ వనరులు తగ్గి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారయ్యాయని ఆమె తెలిపారు. తెలంగాణ మహిళా సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లతాదేవి మాట్లాడుతూ బిజెపి పాలనలో పేదలు,మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సంపన్న వర్గాలు మాత్రమే లబ్ది పొందుతున్నాయని సంక్షేమ పథకాలలో తీవ్రమైన కోత విధించారని లతాదేవి



ఆరోపించారు. బిజెపికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో జరగనున్న ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని రేవంత్రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఉచిత బస్సుతో సరిపుచ్చే యత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. నెలకు రూ. 2,500 మహిళల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం మూడేళ్ల కావస్తున్నా జమ చేయలేదన్నారు. పేద యువతులకు అండగా నిలిచిన షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను రద్దు చేసే పనిలో ఉందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లను పునరుద్దరించక పోతే ఆందోళన తప్పదన్నారు. నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు, సంక్షేమ పథకాల అమలుకు సం బంధించి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు పోటు కళావతి, సిహెచ్ సీతా మహాలక్ష్మి, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు నిర్మూలన మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన

**కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు29 ( జనంసాక్షి):**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ జెడ్పీ హైస్కూల్ లో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ అడ్వకేట్లు గాజుల రామ మూర్తి, షాజహాన్ పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గాజుల రామ మూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, బాల్య వివాహాల వల్ల విద్యకు దూరమవడంతో పాటు శారీరక, మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, పెసరమిల్లి నాగేశ్వర రావు, పారా లీగల్ వాలంటరి,షానాజ్ బేగం, స్కూల్ హెడ్మాస్టర్ లాలు, టీచర్ దేవీలాల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శివలింగం కు జలాభిషేకం

**ఆత్మకూర్ (ఎం)జనం సాక్షి ఆగస్టు (29)**
మండలం లో ని మొరిపిరాల గ్రామం లో బోనాల పండుగ సందర్భంగా శనివారం రోజున గ్రామ ప్రజలు స్థానిక శివాలయం లో శివలింగం కు జలాభిషేకం చేశారు. ఆదివారం రోజున జరిగే బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అందరు పాల్గొని సంతోషం గా పండుగ జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల గ్రామ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.






## పీఎం శ్రీ స్కూల్ లో హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కార్యక్రమం

**గరిడేపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):**
పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి సిస్టర్ నిర్మల మాట్లాడుతూ ధ్యానం వల్ల శారీరక రుగ్మతలు తొలగి మానసిక ప్రశాంతత చేకూరుతుందని, 15 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని సూచించారు. ప్రత్యేక అతిథి గోవర్ధనగిరి మాట్లాడుతూ శ్వాస నియంత్రణతో జీవనం సులభమవుతుందన్నారు. విశిష్ట అతిథి ఆచార్య ఘంటా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు ధ్యానం దోహదపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డా. జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ చదువులో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతిరోజూ ధ్యానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, శైలజ, శివకృష్ణ, శ్రవణ్ కుమార్, వీరభద్రం, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

## ఎడిక్షన్ సెంటర్ కు తరలింపు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు29 (జనంసాక్షి):**



గంజాయి సేవిస్తున్న వ్యక్తిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి డి అడిక్షన్ సెంటర్ కు తరలించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన ఎస్ కె షాబీర్ స్థానిక ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్ లో గంజాయి సేవిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. అనంతరం భద్రాచలంలోని డి అడిక్షన్ సెంటర్ కు తరలించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐడి నాగరాజు మాట్లాడుతూ ఎవరైనా గంజాయి సేవించిన తరలించిన కఠిన చర్యలు ఉంటాయని విద్యార్థులు గంజాయి సేవించి జీవితాలను ఆగం చేసుకోవద్దని గంజాయి సేవిస్తే ప్రాణమే కాదు కుటుంబం వీధిన పడుతుందని అన్నారు. యువకులు గంజాయి సేవిస్తే పరీక్షల ద్వారా సేవించినట్లు నిర్ధారించ వచ్చని తెలిపారు కావున యువకులు గంజాయి బారిన పడకుండా మంచి మార్గం ఎంచుకొని చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు.

# జీజీహెచ్‌లో గర్భస్థ శిశు మరణ ఘటనపై విచారణ పూర్తి

- **కలెక్టర్‌కు నివేదిక సమర్పించాం**
- **స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి**

**నల్గొండ ప్రతినిధి, ఆగస్టు 29,(జనంసాక్షి):**
నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)లో శుక్రవారం జరిగిన గర్భస్థ శిశు మరణ ఘటనపై సమగ్ర విచారణ పూర్తి చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి తెలిపారు. శనివారం జీజీహెచ్‌లో ఆసుపత్రి వివిధ విభాగాల అధిపతులు (హెచ్‌ఓడీలు), డిప్యూటీ సూపరింటెండెంట్‌తో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్య సిబ్బంది వివరణలు, సంబంధిత నివేదికలను పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదికను శనివారం జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు చెప్పారు.

**వైద్యుల కొరతపై ప్రత్యేక దృష్టి:**
జీజీహెచ్‌లోని అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో నిర్వహించిన సమీక్షలో ఆయా విభాగాల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై చర్చించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా వైద్యుల కొరతను హెచ్‌ఓడీలు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఈ అంశంపై మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో చర్చించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన అంశాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ఫైళ్లకు ఆమోదం లభించేలా కృషి చేస్తామని తెలిపారు.

**ఆసుపత్రి భద్రతపై చర్యలు:**
జీజీహెచ్‌లో భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించినట్లు ప్రేమ్‌కరణ్ రెడ్డి తెలిపారు. ఈ అంశాన్ని కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు.
గైనకాలజీ విభాగంలో జరిగిన ఘటనకు సంబంధించి నర్సింగ్ సూపరింటెండెంట్ నీలాబాయి నివేదిక అందజేశారని, ఆ నివేదికను



కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.
ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని, జీజీహెచ్‌లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ నగేష్‌తో పాటు అన్ని విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

# సర్ సర్వేలో ఓట్ల గల్లంతు..

## ఇరవెండి - మోతే గ్రామసభలో ఆందోళన

**- సుమారు 300 ఓట్లు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి..**

**- పొరపాట్లపై అధికారులను ప్రశ్నించిన సీపీఎం..**

**బూర్గంపహాడ్ ఆగస్టు 29 (జనంసాక్షి)**



సర్ ఓటర్ల సర్వేలో జరిగిన పొరపాట్లతో ఓట్లు గల్లంతయ్యాయని ఆరోపిస్తూ ఇరవేండి?మోతే పంచాయతీల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్ సర్వే పూర్తయిన సందర్భంగా ఇరవేండి పాఠశాలలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. బూర్గంపహాడ్ తహసీల్దార్ మేడ ప్రసాద్‌తో పాటు మండల అధికారులు హాజరయ్యారు. 40 రోజులపాటు నిర్వహించిన ఇంటింటి సర్వేలో సరైన విధానం పాటించకపోవడంతో సుమారు 300 మంది ఓటర్లు మళ్లీ కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. గ్రామస్థుల సమస్యలకు అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని, గల్లంతైన ఓట్లపై మరోసారి సర్వే నిర్వహించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలం వ్యాప్తంగా ఇలాంటి సమస్యలు ఉంటే అర్హులైన ఓటర్లు తమ హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గల్లంతైన ఓట్లన్నీ పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యే వరకు అధికారులు చర్యలు కొనసాగించాలని సీపీఎం నాయకులు కోరారు. సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎట్టి లక్ష్మయ్య, మడకం కోస రామయ్య, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి సేవాదళ్ నాయకులు

# కృషి చేయాలి: ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, ఆగస్టు 29 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సేవాదళ్ నాయకులు కృషి చేయాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు.చంద్రుగొండ మండల సేవాదళ్ నాయకులతో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే నెల నుంచి ప్రతి నెల నాలుగో శనివారం అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో సేవాదళ్ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల, జిల్లా స్థాయి నాయకులతో కలిసి చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. 2029లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర లైబ్రరీ సభ్యులుగా నియమితులైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణను సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పజిల్ బక్షి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం చంద్రుగొండ మండల సేవాదళ్ గ్రామ శాఖ అధ్యక్షులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజిని వెంకటేశ్వర్లు, సీతాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కేసరి వెంకటేశ్వర్లు, బెండలపాడు గ్రామ శాఖ అధ్యక్షులు ఆంగోత్ రమేష్, బీఎల్ఏ పొట్ట రాము, గుర్రంగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రేకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి

# పాలకులు చర్యలు చేపట్టాలి

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు29 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు చేపట్టి యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనుముల సాయి ఎస్కే ఫహీమ్ దాదా అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. .ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దీంతో సకాలంలో ప్రజాసేవలు ముందుకు సాగడం లేదన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోడం లేదని, ఏటా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారని, ఆ విధానాలు మానుకోవాలన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువత నిరుద్యోగ సమస్యను రూపు మాపాలన్నారు. పేద నిరుద్యోగుల కోసం ప్రభుత్వం ఉచిత కోచింగ్ సెంటర్లు, స్టడీ హాల్స్, లైబ్రరీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటితో పాటు ఆన్లైన్ బెట్టింగులకు యువత బానిసలవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిపై సంబంధిత శాఖలు కఠినంగా వ్యవహరించాలని, మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. నిరుద్యోగం విద్య ఉపాధి సమస్యలపై నిరంతర పోటాలు సాగిస్తామని చెప్పారు. అనంతరం పలు తీర్మానాలను జిల్లా కమిటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని ఆమోదించారు. ఈ విలేకరుల సమావేశంలో సాధనపల్లి సతీష్ ఎస్కే ఖయ్యూమ్ భూపేష్ ఎండి నాదీమ్ రవికిరణ్ కొచ్చర్ల రాకేష్ నలిగంటి నవీన్ అజయ్ రసూల్ అమీర్ మాణిక్యాల వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా

**భద్రాచలం ఆగస్టు 29 (జనంసాక్షి)** తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భద్రాచలం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. శనివారం నాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు భాషను నిత్యజీవితంలో విరివిగా ఉపయోగిస్తూ దాని పరిరక్షణకు పాటుపడాలని ఆమె అన్నారు. గిడుగు రామ్మూర్తి జీవితం మొత్తం తెలుగు భాష సాహిత్యానికి అంకితం చేశారని, నాటివారి స్ఫూర్తి నేడు మనకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీను, బాటనీ విభాగాధిపతి డాక్టర్ నాగ సమీరా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## రామ భక్తులకు కియాస్క్ ద్వారా ఆర్జిత సేవలు - ప్రసాదం టికెట్లు

### ప్రారంభించిన దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు

**భద్రాచలం ఆగస్టు 29 (జనంసాక్షి)** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం మరో ప్రత్యేక సదుపాయం అందుబాటులోకి వచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భద్రాచలం శాఖ సౌజన్యంతో నూతన సమాచార కేంద్రం వద్ద కియాస్క్ ను ఏర్పాటు చేశారు. ఈ కియాస్క్ ద్వారా భక్తులు ఆర్జిత సేవలు, ప్రసాదం టికెట్లను సులభంగా పొందవచ్చు. ఆలయానికి వచ్చే భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవో భవానీశంకర్,తో పాటు ఎస్బీఐ మేనేజరు పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి సుంకయ్య మృతి పట్ల దయానంద్ సంతాపం





**పెనుబల్లి ఆగస్టు 29 (జనంసాక్షి)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ శనివారం పెనుబల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అన్నపరెడ్డి సుంకయ్య మృతికి సంతాపం తెలిపారు. సుంకయ్య వెటర్నరీ డిపార్ట్మెంట్లో పనిచేసి రిటైర్మెంట్ అయ్యారు. శుక్రవారం హఠాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న దయానంద్ ఆయన మృతికి సంతాపం తెలియచేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దయానంద్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, వంగా గిరిజాపతిరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్,మేకతోట్టి కాంతయ్య, స్థానిక నాయకులు బొర్రా కోటేశ్వరరావు, మల్లెల రాజా, చిలుకు బత్తుల చెన్నారావు, జిల్లెల్ల నరసింహస్వామి, గోదా చెన్నారావు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం అభినందనీయం

### డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

### వెలిమినేడులో ఇమ్రాన్ ప్రిన్స్ బృందానికి డివైఎఫ్ఐ అభినందనలు



**చిట్యాల, ఆగస్టు 29 ( జనంసాక్షి):** 'సే నో టు డ్రగ్స్ – సే నో టు గంజాయి' నినాదంతో యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఇమ్రాన్ ప్రిన్స్ మరియు ఆయన బృందాన్ని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున అభినందించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం జాతీయ రహదారి వద్ద వారికి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా చైతన్యం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువతను క్రీడలు, విద్య, ఉపాధి, సామాజిక కార్యక్రమాల వైపు నడిపించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు.డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇప్పటికే సైకిల్ యాత్రలు, అవగాహన సదస్సులు, క్రీడా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు నడిచేలా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.
అదేవిధంగా డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా రూపొందించిన 'గ్యాంగ్స్ ఆఫ్ సికింద్రాబాద్' సినిమా అభినందనీయమని, దసరా సందర్భంగా విడుదల కానున్న ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కూనూరు గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మేడి మనోజ్, కూరాకుల శివశంకర్, నాయకులు నూతనకంటి లింగస్వామి, దండు వివేక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎల్టా మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తుంగతుర్తి ఆగస్టు29 (జనం సాక్షి)** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు తుంగతుర్తి మండల ఎల్టా కమిటీని జెడ్ పి హెచ్ ఎస్ తిరుమలగిరి లో అప్ లెవెల్ ఇంగ్లీష్ కాంప్లెక్స్ మీటింగ్ లో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఉప్పు కృష్ణవేణి , వైస్ ప్రెసిడెంట్ ఎం. సురేందర్ రావు , జనరల్ సెక్రటరీ గా అలకుంట్ల యాకన్న, జాయింట్ సెక్రటరీలు గా రవికుమార్ బాబు , ఎలిజబెత్ , కోశాధికారి గా అనురాధ , జిల్లా కౌన్సిలర్ సుగుణ, బాలోజీ, ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.



## జెడ్‌పీటీసీ సమరంలో ‘బీసీ’ అస్త్రం..

# గురిజాల గోపి వైపే జనం చూపు!





**మణుగూరు, ఆగస్టు 29 (జనంసాక్షి):** త్వరలో జరగబోయే జెడ్‌పీటీసీ ఎన్నికల సమరం స్థానిక రాజకీయాల్లో పెను సంచలనంగా మారబోతోంది. మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ప్రధాన అనుచరులుగా పేరున్న గురజాల గోపి మణుగూరు జడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, ప్రజాక్షేత్రంలోనే ఉంటున్న సీనియర్ నాయకుడు, ‘బీసీ బిడ్డ’ గురిజాల గోపిని ఈసారి ఎన్నికల బరిలోకి దించాలని అటు ప్రజలు, ఇటు స్థానిక క్యాడర్ ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. ప్రభుత్వంలోని కీలక మంత్రుల సహకారంతో పాటు, జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో చక్రం తిప్పే అగ్రనేతలు, ఎంపీలు అయిన రేణుకా చౌదరి, పోరిక బలరాం నాయక్ ల వ్యూహాలు ఇప్పుడు ఈ స్థానంలో అత్యంత కీలకంగా మారాయి. గురిజాల గోపి చుట్టూ తిరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై క్షేత్రస్థాయి విశ్లేషణ.

### తెరపైకి ‘బీసీ బిడ్డ’ నినాదం..

పార్టీ కోసం దశాబ్దాలుగా నమ్ముకుని పనిచేస్తున్న గురిజాల గోపి లాంటి సీనియర్ నేతకు ఈసారి జెడ్‌పీటీసీ స్థానం కేటాయిస్తే గెలుపు నల్లేరుపై నడకేనని స్థానిక విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న బలమైన బీసీ ఓటు బ్యాంక్, ప్రజల్లో ఆయనకున్న క్లీన్ ఇమేజ్ ఇందుకు ప్రధాన కారణం. “మన కష్టసుఖాలు తెలిసిన, మన మట్టి మనిషి గురిజాల గోపిని బరిలోకి దించాల్సిందే” అంటూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నాయి.

### అగ్రనేతల ఆశీస్సులు దక్కేనా!:

ఈ ప్రాంతంలో ఎంపీగా గట్టి పట్టున్న రేణుకా చౌదరి, మరోవైపు గిరిజన సామాజికవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన బలరాం నాయక్ ల గ్రూపుల సమీకరణాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. గురిజాల గోపిని బరిలోకి దించితే స్థానికంగా పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఇద్దరు పెద్దలకూ తెలుసు. మంత్రులు, ఎంపీల సంపూర్ణ అండదండలతో ఆయన టికెట్ ఖాయం చేసుకునే పనిలో ఉన్నట్లు గట్టి ప్రచారం జరుగుతోంది

### ప్రత్యర్థులకు దిక్కుతోచని స్థితి!

ఒకవైపు బీసీ కార్డుతో గురిజాల గోపి ప్రజాక్షేత్రంలో దూసుకుపోతుంటే, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు డిఫెన్స్‌లో పడ్డారు. ఒకవేళ రేణుకా చౌదరి, బలరాం నాయక్ లు ఒకతాటిపైకి వచ్చి, గురిజాల గోపికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తే ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని పొలిటికల్ టాక్ నడుస్తోంది. అధిష్టానం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే తరువాయి.. క్షేత్రస్థాయిలో ప్రచార హోరు పతాక స్థాయికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. టికెట్ల వేటలో ఉన్న గురిజాల గోపికి పెద్దల ఆశీస్సులు దక్కుతాయా? లేదా గ్రూపు రాజకీయాల వల్ల సీన్ రివర్స్ అవుతుందా? అనేది తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే!

- ○రేణుకా చౌదరి, బలరాం నాయక్ వ్యూహాలపైనే సర్వత్రా ఉత్కంఠ!
- ○పెద్దల సహకారంతో బరిలోకి సీనియర్ నేత..
- ○ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న తాజా సమీకరణాలు!




# చాంబర్ ఎన్నికలపై కొత్త వివాదం..

- ○ ‘అడ్వైజర్ కమిటీ’ ఎవరి అనుమతితో?
- ○ రిజిస్టర్డ్ కమిటీ ఉండగానే మరో కమిటీ ఏర్పాటు ఎలా?
- ○ సభ్యుల అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడంపై వ్యాపారుల్లో చర్చ..

**భద్రాచలం ఆగస్టు 29 (జనంసాక్షి)** భద్రాచలం పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నికల నేపథ్యంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. తాజాగా కొందరు ప్రతినిధులు తమను ‘అడ్వైజర్ కమిటీ’గా పేర్కొంటూ మీడియా సమావేశం నిర్వహించి ఆగస్టు 31లోపు సభ్యత్వ నమోదు చేసుకోవాలని, సెప్టెంబర్‌లో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం వ్యాపార వర్గాల్లో చర్చ నీయాంశంగా మారింది. అయితే, ‘అధీకృత సలహాదారు కమిటీ’ ఎప్పుడు ఏర్పాటు చేశారు? ఎవరి అనుమతితో ఏర్పాటు చేశారు? అనే ప్రశ్నలు పలువురు వ్యాపారుల నుంచి వినిపిస్తున్నాయి. చాంబర్‌కు ఇప్పటికే రిజిస్టర్డ్ కమిటీ ఉండగా, దానికి సంబంధించిన అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలు నిర్వహిస్తున్న వారు ఉన్నారని, వారి ప్రమేయం లేకుండా మరో కమిటీ పేరుతో సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

**- రిజిస్టర్డ్ కమిటీ ఉండగా.. మరో కమిటీ ఎందుకు?**

సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ పేరుతో రిజిస్టర్డ్ కమిటీ కొనసాగుతున్నప్పుడు, సంఘ వ్యవహారాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు ఏ కమిటీ ఆధ్వర్యంలో తీసుకోవాలనే అంశంపై స్పష్టత అవసరమని వ్యాపారులు అంటున్నారు. సంఘంలో ఎలాంటి సమావేశమైనా రిజిస్టర్డ్ కమిటీ ఆధ్వర్యంలో, సభ్యులకు సమాచారం ఇచ్చి, నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. సభ్యుల అనుమతి లేకుండా కొత్తగా ‘అడ్వైజర్ కమిటీ’ ఏర్పాటు చేసే అధికారం ఎవరికుంది? అంటూ కొందరు సభ్యులు నిలదీస్తున్నారు. సంఘానికి సంబంధించిన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, సభ్యులందరికీ సమాచారం అందించి వారి సమక్షంలోనే కీలక నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రకటనకు ముందే స్పష్టత ఇవ్వాలి. ఆగస్టు 31లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేసి సెప్టెంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని అడ్వైజర్ కమిటీ ప్రకటించిన నేపథ్యంలో, అసలు ఎన్నికలను నిర్వహించే అధికారిక సంస్థ ఏది? ఎన్నికల నిర్వహణకు అధికారం ఎవరికుంది? సభ్యత్వ నమోదు ప్రక్రియను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రధానంగా మారాయి. ఎన్నికల ప్రక్రియపై వివాదాలకు తావులేకుండా ముందుగా రిజిస్టర్డ్ కమిటీ, సభ్యుల హక్కులు, నిబంధనలు, ఎన్నికల నిర్వహణ అధికారంపై పూర్తి స్పష్టత ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

**- ‘సభ్యులంతా ఆలోచించాలి’**

చాంబర్ ఆఫ్ కామర్స్ అనేది వ్యక్తుల ఆధారంగా కాకుండా సభ్యులందరి ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థ అని, అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా సభ్యులకు సమాచారం ఇవ్వడం, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరమని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఎవరు కమిటీ ఏర్పాటు చేశారు? ఏ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశారు? ప్రస్తుత రిజిస్టర్డ్ కమిటీకి ఎందుకు సమాచారం ఇవ్వలేదు? అనే అంశాలపై చాంబర్ సభ్యులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. మొత్తంగా, నూతన కార్యవర్గ ఎన్నికల ప్రకటన కంటే ముందే చాంబర్‌లో అధికారిక కమిటీ ఏది? నిర్ణయాలు తీసుకునే అధికారం ఎవరికి ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో వ్యాపారస్తులకు చాంబర్ ఆఫ్ కామర్స్ ఒక వేదికగా ఉండేదని.. కానీ జీఎస్టీ వచ్చిన తరువాత చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రాతినిధ్యం తగ్గిందని చర్చించుకుంటున్నారు.. ఈ పరిణామాలపై సభ్యుల తదుపరి నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## మృతదేహంతో నిందితుడి ఇంటి ఎదుట

# బంధువుల ఆందోళన

- ○ జింకలగూడెంలో ఉద్రిక్తత
- ○ మౌలానా హత్యకు నిరసనగా ఇస్మాయిల్ ఇళ్లపై దాడి
- ○ పోలీసులను తోసేసిన మృతుడి బంధువులు..
- ○ భారీగా పోలీసుల మోహరింపు..

**బూర్గంపహాడ్ ఆగస్టు 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం గ్రామంలో వివాహేతర సంబంధం వివాదం నేపథ్యంలో చోటుచేసుకున్న షేక్ మౌలానా హత్య ఘటనకు సంబంధించి శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మౌలానాను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ ఇస్మాయిల్ ఇంటి వద్ద మృతుడి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మృతదేహాన్ని నిందితుడి ఇంటి వద్దకు తీసుకువచ్చి ధర్నా నిర్వహించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహంతో ఉన్న మృతుడి బంధువులు ఇస్మాయిల్‌కు చెందిన రెండు ఇళ్లపై దాడికి పాల్పడినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా, ఆగ్రహించిన బంధువులు పోలీసులను సైతం తోసివేసినట్లు తెలిసింది.

**- 23న కారు ఢీకొట్టి హత్యాయత్నం.. ఇప్పుడు హత్య**

ఈ నెల 23న జింకలగూడెంలో వివాహేతర సంబంధం విషయంలో తలెత్తిన వివాదంలో షేక్ ఇస్మాయిల్ తన స్కార్పియో వాహనంతో షేక్ మౌలానాను ఢీకొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. మౌలానా సోదరుడు షేక్ నాగుల్ మీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మేడా ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే తాజాగా మౌలానా మృతిచెందడంతో ఈ వ్యవహారం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. నిందితుడి ఇంటి వద్ద మృతదేహంతో బంధువులు ఆందోళనకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.
ఇదిలా ఉండగా, నిందితుడు ఇస్మాయిల్‌పై గతంలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి కొత్తగూడెం జిల్లాలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు గతంలో వెల్లడించారు. ప్రస్తుత ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మౌలానా మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రామాలయంలో పునః ప్రారంభమైన నిత్యకల్యాణాలు



**భద్రాచలం ఆగస్టు 29 (జనంసాక్షి)** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిత్యకల్యాణాలు శనివారం నుంచి పునః ప్రారంభమయ్యాయి. ఈ నెల 23 నుంచి శుక్రవారం వరకు నిర్వహించిన పవిత్రోత్సవాల కారణంగా నిత్యకల్యాణాలను నిలిపివేసారు. పవిత్రోత్సవాలు పూర్తి కావడంతో నిత్యకల్యాణాలు యధావిధిగా ప్రతి రోజు కొనసాగనున్నాయి. నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

### బిగ్రామ శాఖ అధ్యక్షుడిగా వీరమల్ల వినోద్ గౌడ్.



**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 28.( జనం సాక్షి):** నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది . సర్వేలు సర్పంచ్ చిలకరాజు చందన రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వీరమల్ల వినోద్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పబ్బతి ఆకాష్ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ దేవాలయ చైర్మన్లు,వార్డ్ మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు సన్మానించడం జరిగింది.

## డిజిటల్ నమోదులో తేడాలకు తావివ్వొద్దు



**గుర్రంపోడు: ఆగస్టు 29 (జనంసాక్షి)** వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ విధానంలో పక్కాగా నమోదు చేయాలని హోలియా సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత సూచించారు. శనివారం గుర్రంపోడు గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రైతులు వాస్తవంగా సాగు చేసిన పంటలను వ్యవసాయ క్షేత్రాల్లో ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. డిజిటల్ సర్వే నివేదిక ఆధారంగానే రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.సర్వే నంబర్ల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పంటలకు, డిజిటల్ క్రాప్‌లో నమోదైన పంటల వివరాలకు ఎలాంటి తేడా ఉండకూడదన్నారు. ప్రతి వ్యవసాయ క్షేత్రాన్ని సిబ్బంది ప్రత్యక్షంగా పరిశీలించి పంట వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. సాగు చేయకుండా ఖాళీగా ఉన్న భూముల వివరాలను నిబంధనల ప్రకారం నివేదికలో పొందుపరచాలని సూచించారు.వానాకాలంలో ఏడు సన్నరకాల వరి సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు విత్తన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయించుకోవాలని సరిత తెలిపారు. డిజిటల్ సర్వే ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. మాధవరెడ్డి, ఏఈఓ నేతాజీ, డీసీఎస్ వాలంటీర్ కొండల్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సన్నాలకు బోనస్ పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

### ఏవో బి అమరేందర్ గౌడ్

### .. రైతుల రిజిస్ట్రేషన్ నమోదు సెప్టెంబర్ 10లోపే..

**కనగల్లు, ఆగస్టు 29 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు (7) సన్న రకాల వడ్లకు ఇచ్చే 5 వందల రూపాయల బోనస్ పొందాలంటే రైతులు కొనుగోలు చేసిన దుకాణాలలో నే రసీదు చూపి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ రైతులను కోరారు. వీటికి సంబంధించిన వివరాలను శనివారం ఏవోవెల్లడిస్తూ ప్రభుత్వం సూచించిన సన్న రకం వడ్లు అయిన బిపిటి 5204, కే ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ర్ 15048, హెచ్ఎంటి సోన, కేఎన్ఎమ్ 7715, జైశ్రీరామ్, డబ్ల్యు జి యల్ 44 లను పండించిన రైతులు మాత్రమే నమో చేయించుకొని తిరిగి వ్యవసాయ అధికారులకు చూపిస్తే పరిశీలన అనంతరం ధ్రువీకరణ పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం సెప్టెంబర్ 10 (10.9.2026) లోపు తమ వివరాలను నమోదు చేసుకోవడం సూచించారు.






## అర్హులైన వారు అవకాశాన్ని కోల్పోవద్దు

### ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, ఆగస్టు 29 (జనంసాక్షి)** అర్హత కలిగిన పింఛన్‌దారులు ఆగస్టు 31వ తేదీ వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి తెలిపారు. అర్హులైన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## బుల్లెట్ ట్రైన్ దీక్షలకు మద్దతు పలికిన పట్టణ ఆర్యవైశ్య సంఘం



**సూర్యాపేట (జనంసాక్షి):** జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాధన కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 16వ రోజు ప్రగతిశీల మహిళా సంఘం వారు పాల్గొన్న దీక్షకు మద్దతుగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొని మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు కర్నాటి కిషన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.సూర్యాపేటకు మొదట చేసిన అలైన్మెంట్ ప్రకారం బుల్లెట్ రైలు రావాల్సి ఉండగా,ఆ తర్వాత ప్రాముఖ్యత లేని ప్రాంతాల వైపు మార్చడం జరిగిందని అన్నారు.మొదట ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ ను హైదరాబాద్ సూర్యాపేట అమరావతి మీదుగా చెన్నైకి నడపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండా శ్రీధర్, సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, సోమ ప్రవీణ్, దోగుపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్‌గా నాగేష్




**మర్రిగూడ, ఆగస్టు 29 (జనంసాక్షి)** పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని నాంపల్లి సర్కిల్ కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాల పరిధిలో మొత్తం 48 మంది ఓటర్లు ఉండగా, డైరెక్టర్ పదవికి నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు.చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ భీమనపల్లి నాగేష్ 18 ఓట్లు సాధించి విజయం సాధించారు. నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సుధాకర్‌కు 17 ఓట్లు, పల్ల శ్రవణ్‌కు 9 ఓట్లు, హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణకు 2 ఓట్లు లభించాయి. మరో రెండు ఓట్లు చెల్లుబాటు కాలేదు. అత్యధిక ఓట్లు సాధించిన భీమనపల్లి నాగేష్‌ను డైరెక్టర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. సీసీఎస్ సీఐ జితేందర్‌రెడ్డి పోలింగ్ అధికారిగా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అనంతరం విజేత భీమనపల్లి నాగేష్‌కు సీఐ జితేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ, తన విజయానికి సహకరించిన మిత్రులు, తోటి పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వెలిదండలో సెప్టెంబర్ 3న కామ్రేడ్ కామళ్ల నవీన్ సంతాప సభ




**గరిడేపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):** ఐ ఎఫ్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కామళ్ల నవీన్ సంతాప సభను సెప్టెంబర్ 3న వెలిదండ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య తెలిపారు. గడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సంతాప సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయనకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంట నాగయ్య మాట్లాడుతూ కామ్రేడ్ నవీన్ చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలను అలవర్చుకొని కార్మిక వర్గ విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. గడ్డిపల్లి కేంద్రంగా కార్మిక పోరాటాలు కొనసాగించారని తెలంగాణ సాధన పోరాటంలో అన్ని పార్టీలను కలుపుకొని పోరాటాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, నాయకులు దేశోజు మధు, హుస్సేన్, శ్రీను, కొండలు, బత్తుల సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ ప్రమాద బీమా 5 లక్షల రూపాయల చెక్ అందజేత



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రమాదంలో మరణించిన మోతె మండలం హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన రేఖ మల్లయ్య భార్య అనితకు మాజీ సీఎం కేసీఆర్ 2015వ సంవత్సరంలో ప్రవేశ పెట్టిన డ్రైవర్ ప్రమాద బీమా నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును శనివారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం ట్రాన్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడిచర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ డ్రైవర్ ప్రమాద బీమాను 2015లో రాష్ట్రంలో ఉన్న 23 లక్షల మంది ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ట్రాన్ పోర్ట్ డ్రైవర్ కు ఈ బీమా వర్తిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్,నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వై.వెంకటేశ్వర్లు,నూకల యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్.లింగారెడ్డి,గ్రామ సర్పంచులు అక్కినపల్లి శ్రీరాములు,కోడి లింగయ్య ఇందిరాల సుప్రజ, శ్రీనివాస్, యాతాకుల విజయలక్ష్మి, నాగయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు కోటేశ్వరావు, మాజీ రైతు జిల్లా సమన్వయ సభ్యులు కోట రాంరెడ్డి,జాన్ రెడ్డి, దుశ్చర్ల మహేష్, ఉప సర్పంచ్ దుశ్చర్ల ఉపేందర్, షేక్ రఫీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమితి సభ్యుడిగా రెబ్బగొండ్ల గోపి ఎన్నిక

ఖమ్మం రూరల్, ఆగష్టు 29:(జనం సాక్షి )



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డుకు చెందిన సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగుండ్ల గోపి స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో శనివారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా సమితి సభ్యుడిగా నూతనంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువత హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నికైన రెబ్బగొండ్ల గోపికి పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన నాయకత్వానికి గోపి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపిని గద్దె దించడంతోనే దేశానికి రక్ష

**మార్పు కోసం సిపిఐ ఉద్యమం**

**సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో మహా ర్యాలీ-సిపిఐ నేత బాగం**

ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 29 (జనంసాక్షి)

బిజెపిని గద్దె దించడం ద్వారా మాత్రమే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు దేశ ప్రజలను కులం, మతం పేర దేశ ప్రజలను విభజించి లబ్ది పొందాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదలు మరింత పేదలు అవుతున్నారన్నారు. నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అన్న బిజెపి ప్రచారంలో వాస్తవం లేదని దేశ సంపద అది కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందన్నారు. శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, సామాన్యులు బతికే పరిస్థితి లేదని హేమంతరావు తెలిపారు. కేవలం కార్పొరేట్ల కోసమే పాలన సాగుతున్న నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశ సంపద కొందరి వ్యక్తులకు దారాదత్తం చేస్తున్న నేపథ్యంలో సిపిఐ బద్లావ్ జరూరీ హై పేరుతో ఆందోళన చేపట్టిందని సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో మహా ర్యాలీ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ర్యాలీ అనంతరం రాంలీల మైదానంలో సభ జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐజిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.




## పేపర్ లీకేజీలపై మోదీ రాజీనామా చేయాలి

○ఆరేళ్ల ఆదిత్య ఉద్యమం స్ఫూర్తిగా నిలవాలి
○సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోకినేపల్లి వెంకటేశ్వరావు

ఖమ్మం రూరల్, ఆగస్టు 29 (జనంసాక్షి):

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల పేపర్ లీకేజీలపై న్యాయ విచారణ జరిపించాలని, దేశవ్యాప్తంగా జరుగుతున్న పరీక్షల పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బీహార్ రాజధాని పాట్నాలో ఆరేళ్ల విద్యార్థి ఆదిత్యకుమార్ విద్యార్థులతో కలిసి చేపట్టిన ఆందోళన స్ఫూర్తిగా తీసుకుని ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.శనివారం ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెంలో నిర్వహించిన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా పకోడీలు, బజ్జీలు అమ్ముకోవాలని సూచించడం సరికాదని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్రం అవలంబిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ రాష్ట్ర



నాయకులు ఎం.హన్మేష్, గుర్రం అచ్చయ్య,జిల్లా నాయకులు బందెల వెంకయ్య, టి.ఝాన్సీ, మలీదు నాగేశ్వరరావు, జి.రామయ్య, ఆవుల అశోక్, కమ్మ కోమట నాగేశ్వరరావు, ఎస్కె లాల్మియా, సీహెచ్ శిరోమణి, బి .లలిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

రామన్నపేట, ఆగస్టు 29 (జనంసాక్షి):



హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానా చార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ హాకీ క్రీడ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పేరు ప్రతిష్టలను సంపాదించి పెట్టిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని కొనియాడారు. ఆయన జీవితం నుండి స్ఫూర్తిని పొంది విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెం పొందించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించా లని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ ఎం. రవీందర్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

మధిర, ఆగస్టు 29 (జనంసాక్షి):




తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం, తెలుగు సాహిత్య ప్రాధాన్యత, తెలుగు భాష పరిరక్షణ మరియు అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర పై ప్రసంగించారు. విద్యార్థులు తెలుగు భాష పట్ల అభిమానం పెంపొందించుకొని, దైనందిన జీవితంలో తెలుగును విస్తృతంగా వినియోగించాలని సూచించారు.తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రథమ సెమిస్టర్ విద్యార్థులకు తెలుగు సబ్జెక్టుకు సంబంధించిన అధ్యయన సామగ్రిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు తెలుగు భాష, సాహిత్యంపై మరింత ఆసక్తి పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ,అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, పి. లక్ష్మీనారాయణ, పి. శ్రీనివాస్, డాక్టర్ వి. నాగరాజు, డాక్టర్ ఎం.వి. శర్మ, ఎం.వి.ఎస్. శర్మ, ఎస్. జ్యోతి, ఎస్. పృథ్వీరాజ్, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు

**ఖమ్మం పట్టణంలో బిజెపి నిరసన దీక్ష**

**15 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్**

ఖమ్మం కార్పొరేషన్, ఆగస్ట్ 29 (జనంసాక్షి)

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నిరసన దీక్ష చేపట్టింది. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శానసాల సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షలో బీజేపీ, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'ఫీజుల బకాయి?బీజేపీ లడాయి' నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ చేపట్టిన ఆందోళనలో భాగంగానే ఖమ్మంలోనూ ఈ దీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్ అత్యంత కీలకమైనదని, ఆ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆయన పేర్కొన్నారు. చదువు పూర్తయిన తర్వాత కూడా బకాయిల కారణంగా విద్యార్థులు వివిధ సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడకూడదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న దానం కాదు. ఉన్నత విద్యను కొనసాగించేందుకు అర్హులైన విద్యార్థులకు అందాల్సిన హక్కు. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలి అనే ప్రధాన డిమాండ్‌తోనే బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తోందని కోటేశ్వరరావు స్పష్టం చేసినట్లు కార్యక్రమంలో వెల్లడైంది.



రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి దాదాపు రూ.15 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర బీజేపీ ఇప్పటికే డిమాండ్ చేస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు నేతృత్వంలో ఆగస్టు 24, 25 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల నిరాహార దీక్షకు కొనసాగింపుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య కేవలం కళాశాలలకే పరిమితమైన ఆర్థిక అంశం కాదని, దాని ప్రభావం నేరుగా విద్యార్థుల చదువుపై పడుతోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఫీజులు అందకపోవడంతో కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు ధ్రువపత్రాలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉన్నత విద్యకు వెళ్లాలనుకునే వారికి, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారికి కూడా సమస్యలు ఎదురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆరోపిస్తోంది.

# మతసామరస్యానికి ప్రతీకగా రాఖీ పండుగ

- ◆కొత్వాలకు రాఖీ కట్టిన ముస్లిం యువతి సయ్యద్ జాకీరా
- ◆కులమతాలకు అతీతంగా సోదరబంధాన్ని చాటిన ఆత్మీయత

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 29 (జనంసాక్షి):** మతసామరస్యానికి ప్రతీకగా, అన్నచెల్లెళ్ల అనురాగాన్ని చాటే పవిత్ర పర్వదినమే రాఖీ పండుగ అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాతపాల్వంచలోని కొత్వాల నివాసంలో శుక్రవారం రాత్రి రాఖీ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్వంచ పట్టణం మెయిన్ మార్కెట్‌కు చెందిన ముస్లిం యువతి సయ్యద్ జాకీరా కొత్వాల శ్రీనివాసరావుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదరబంధం, మతసామరస్యం వెల్లి విరిసింది. అనంతరం కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ.. అన్నచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటారని తెలిపారు. సోదరీ మణులకు అండగా, రక్షణగా నిలిచే సోదరులకు రాఖీ కట్టి మహిళలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారని పేర్కొన్నారు. రాఖీ పండుగ సమాజంలో ప్రేమ, ఆప్యాయత, సోదరభావం, మతసామరస్యాన్ని



పెంపొందించేందుకు దోహదపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు

**మధిర, ఆగస్టు 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్  మల్లు నందిని విక్రమార్క దంపతుల తనయుడు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సూర్య విక్రమాదిత్యకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మిరియాల వెంకటరమణ గుప్తా, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపిక

### పూర్తి వివరాల కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి

**ఖమ్మం, ఆగస్టు -29( జనం సాక్షి )** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన  అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్  ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్-ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఈ-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు  ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వందేళ్ల మసీదుకు మౌలిక వసతులు కల్పించండి

### నూతన షాదీఖానా నిర్మించాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

**మధిర, ఆగస్టు 29 (జనంసాక్షి):** మధిర పట్టణంలోని చారిత్రాత్మక జమియా మసీదు (మర్కజ్) ఆవరణలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన షాదీఖానా నిర్మించాలని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నాయకులు కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఐక్య సంఘం అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి నేతృత్వంలో ప్రతినిధుల బృందం మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాతను కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన జమియా మసీదుకు మధిర పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి రోజూ వందలాది మంది భక్తులు వస్తుంటారని తెలిపారు. అయితే మసీదులో నమాజుకు ముందు వజూ చేసుకోవడానికి, అలాగే మరుగుదొడ్ల వసతి సరిగా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పట్టణంలో ముస్లిం జనాభా పెరిగినందున, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ షాదీఖానా ఎంతమాత్రం సరిపోవడం లేదన్నారు. ఫలితంగా వివాహాలు, శుభకార్యాల కోసం పేద, మధ్యతరగతి కుటుంబాలు వేలాది



రూపాయలు వెచ్చించి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు ప్రాంగణంలో మరుగుదొడ్లు, వజూ సౌకర్యం అందుబాటులోకి తెచ్చి, ఆధునిక వసతులతో కొత్త షాదీఖానా నిర్మిస్తే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తీవ్రతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. వారి సహకారంతో త్వరితగతిన నూతన షాదీఖానా నిర్మాణం, మసీదులో వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నాయకులు సయ్యద్ రసీదు, ఎస్.కె.బాజీ, గౌస్ ఉద్దీన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**ఎర్రుపాలెం, ఆగస్టు 29 (జనంసాక్షి):** తెలుగు భాషా దినోత్సవం పరిష్కరించుకుని గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా శనివారం ఎర్రరుపాలెం కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఓ సరిత ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికలతో తెలుగు సంప్రదాయం వేషధారణ తెలుగు కళ నృత్యాలు కళాశాల తదితర నాటక ప్రదర్శనలు చేయించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ఎస్.ఓ సరిత మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం తెలుగు భాష అభివృద్ధి కోసం తెలుగు భాషను సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించేందుకు తెలుగు భాషను అధికారికంగా వెలుగులోకి తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి, చేసిన సేవలు కొనియాడారు. అలాగే తెలుగు సాంప్రదాయం తెలుగు భాష గొప్పదనం విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టి.పద్మ జి.ఉమామహేశ్వరి, పలువురు, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాగమణి, జ్యోతి, స్వప్న, విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**ఎర్రుపాలెం, ఆగస్టు 29 (జనంసాక్షి):** తెలుగు భాషా దినోత్సవం పరిష్కరించుకుని గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా శనివారం ఎర్రరుపాలెం కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఓ సరిత ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికలతో తెలుగు సంప్రదాయం వేషధారణ తెలుగు కళ నృత్యాలు కళాశాల తదితర నాటక ప్రదర్శనలు చేయించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ఎస్.ఓ సరిత మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం తెలుగు భాష అభివృద్ధి కోసం తెలుగు భాషను సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించేందుకు తెలుగు భాషను అధికారికంగా వెలుగులోకి తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి, చేసిన సేవలు కొనియాడారు. అలాగే తెలుగు సాంప్రదాయం తెలుగు భాష గొప్పదనం విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టి.పద్మ జి.ఉమామహేశ్వరి, పలువురు, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాగమణి, జ్యోతి, స్వప్న, విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**చిట్యాల, ఆగస్టు 29 (జనంసాక్షి):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలగోవర్ధన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్ నోటీసుల ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**కల్లూరు ఆగస్టు 29 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువురు ఓటర్లకు సర్ ప్రక్రియలో భాగంగా అందించిన నోటీసులకు సంబంధించి చేపడుతున్న ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ గుర్రం సాయి కృష్ణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో అంగన్వాడి కేంద్రంలో సంబంధిత రికార్డులు, దరఖాస్తులు ఇతర వివరాలను పరిశీలించి, నోటీసుల ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రజల నుండి అందుతున్న వివరాలు అభ్యంతరాలను పరిశీలించి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని బిఎల్వో లకు కమిషనర్ ఆదేశించారు.

## మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

### ఇన్స్పెక్టర్ భానుప్రకాష్



**ఖమ్మం కార్పొరేషన్ , ఆగస్టు 29 (జనంసాక్షి):**
మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి ? ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి అని ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే తీవ్ర ప్రభావాలు, భవిష్యత్ జీవితంపై కలిగే దుష్పరిణామాలపై పలు పాఠశాలల విద్యార్థులకు,సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో పాండురంగాపురం, బల్లేపల్లి గ్రామంలోని పలు పాఠశాలలో ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సురక్షితమైన, మాదక ద్రవ్యాల రహిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాలపై స్థానిక సమాజంలో అప్రమత్తతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్కు అలవాటు పడటం వల్ల ఎదురయ్యే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పాఠశాల పరిసర ప్రాంతాలలో, ప్రాంగణానికి సమీపంలోని దుకాణా లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, చట్టవిరుద్ధ మైన మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించేలా తనిఖీలు చేపట్టారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 29, (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ డే (జాతీయ క్రీడా దినోత్సవం) వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఆటలు పిల్లల శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం, దృఢత్వం, చురుకుదనం, మానసిక వికాసం, ఒత్తిడి నివారణ, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, స్నేహబంధం పెంపొందడంతో పాటు ఓటమిని స్వీకరించడం అలవడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జోన్ ఏ.జీ.యం వీరన్న మాట్లాడుతూ, భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసి క్రీడారంగంలో



ఎనలేని సేవలు అందించిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిత్య జీవితంలో ఆటలు ఆడటం వల్ల పోటీతత్వం, ఆరోగ్యం, ఐకమత్యం పెరుగుతాయని చెప్పారు. ఏడు పెంకుల ఆట, తొక్కుడు బిళ్ళ, తాడులాగుడు, కర్రాబిళ్ళ వంటి సాంప్రదాయ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం చేకూరుతుందని, అయితే ప్రస్తుతం పిల్లలు ఫోన్లు వాడటం, ఫోన్లలో ఆటలు ఆడటం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయాన్ని ఆటల కోసం కేటాయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో కృష్ణాష్టమి, బోనాల

## పండుగలకు తేదీలు ఖరారు

**చిట్యాల, ఆగస్టు 29 (జనంసాక్షి):**
చిట్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, దౌలతాబాద్ వాసు పంతులు ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సెప్టెంబర్ 4న శ్రీకృష్ణాష్టమి (ఉట్ల పండగ), సెప్టెంబర్ 6న గ్రామ దేవతలకు ఊరందరి బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అఖిలపక్ష సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా..

- ఇకపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు
- ప్రజలు పరిసరాల పరిశు భ్రతకు సహకరించాలి..
- సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్..




**బూర్గంపహాడ్ ఆగస్టు 29 (జనంసాక్షి).**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా చెత్తాచెదారం వేస్తే జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ హెచ్చరించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త వేయకూడదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనూ కొందరు యథేచ్ఛగా చెత్తను పడవేస్తుండటంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను ప్రత్యేకంగా డబ్బాల్లో సేకరించి గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనం వచ్చిన వ్పుడు అందులోనే వేయాలని ప్రజలకు సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే ఇంటి యజమానులతో పాటు బాధ్యులపై జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఎంతటి వారైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీకి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని సర్పంచ్ కోరారు. ఈ పర్యటనలో దామెర ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి రాము, నాయకులు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మళ్లీ కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి

- కార్పొరేట్ శక్తులతో రేవంత్ రెడ్డి కుమ్మక్కు
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 29 (జనం సాక్షి):**
జీవో నెంబర్ 97 వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ నందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్య యొక్క ప్రత్యేకత దెబ్బతింటుం దని గతంలో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సు చేసిన వారు ఈ-సెట్ ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉండేదని రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయం మూలంగా విద్యార్థులు ఉన్నత విద్యలో అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది పాలిటెక్నిక్ విద్యార్థులు టీసీలు తీసుకుంటున్నారని, విద్యార్థుల జీవితాలతో ముడిపడిన అంశం మీద ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడే ఏప్రభుత్వాలు అయినా,ఏపార్టీలైనా కనుమరుగు కాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 97 రద్దు చేయాలని లేని పక్షంలో కలిసి వచ్చే విద్యార్థి సంఘాలను,రాజకీయ పార్టీలను కలుపుకుని ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, బన్నీ,రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.